# యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 14 బుధవారం, సెప్టెంబర్ 16, 2026 , పేజీలు - 04 వెల: 2/-







### పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే

## ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి





**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. “పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు” అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

### ‘ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి’

## ప్రిన్స్ ఆగా ఖాన్‌5ను కోరిన సీఎం

- ‘ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి’ : ప్రిన్స్ ఆగా ఖాన్?-5ను కోరిన సీఎం
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
- వీరి ఆధ్వర్యంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరించారు.
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నట్లు చెప్పారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (మంగళవారం) తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ‘మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది’ అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారుఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తప్పకుండా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై

## ఈసీ ఫోకస్




**విజయవాడ:** ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని తెలిపారు. 2026 జనవరి 1ని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబర్ 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే ఏపీలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తైన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబర్ 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున - ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబర్ 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని ఎస్?ఈసీ పరిశీలించింది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవుతోంది.

## అసెంబ్లీలో 22ఎపై చర్చ.. రెవెన్యూ శాఖపై సీఎం సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** రెవెన్యూ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోనిలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. 22ఎపై చర్చ - బుధవారం అసెంబ్లీలో 22ూా పై చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఈ సందర్భంగా 22ఎ జాబితాపై సీఎం రేవంత్‌కు రెవెన్యూ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, సీఎస్ సంజయ్ జాజుతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్ష సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్ బాబు, వివేక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీలో 22ఎ, ఎల్ నినోపై చర్చ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహం గురించి వారు చర్చించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి: డిప్యూటీ సీఎంనవంబర్19 నుంచి ‘రాజీవ్ యువ వికాసం’ తొలి విడత సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఆయన సమీక్షించారు. రూ. లక్ష లోపు స్వయం ఉపాధి యూనిట్లకు తొలి విడత ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాలతో వంటశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు రూ. 25 కోట్ల నిధుల విడుదల చేస్తున్నట్లు చెప్పారు. 15 రోజుల్లో కేంద్రీకృత వంటశాలలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు.

### ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

## కాంగ్రెస్ ఓటమి ఖాయం



**హైదరాబాద్:** ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు.

### తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత

## దమనకాండ నడుస్తోంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత దమనకాండ నడుస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ( ఆరోపించారు. రజాకార్ల పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులు, రక్తపు గుర్తులు కనిపిస్తాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో విముక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. (మంగళవారం) హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. నిజాం మెడలు వంచడంతో 1948 సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ గడ్డకు ముక్తి లభించిందని వెల్లడించారు. విమోచన చరిత్రను గత పాలకులు తొక్కిపెట్టారని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయి..కాగ్రెస్, బీఆర్‌ఎస్‌లు విమోచన వేడుకలు జరపడానికి ఎందుకు భయపడుతున్నాయని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఏంఐఎం మోచేతి నీళ్లు తాగి ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. 90వ దశకంలో హైదరాబాద్ ముక్తి దివస్ చేయాలని అనేక పోరాటాలు చేశామని ప్రస్తావించారు. గత ఐదేళ్ల నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల సారథ్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇది రాజకీయ పరమైన అంశం కాదని .. యావత్తు తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. భారత మాజీ ఉపరాష్ట్రపతితో పాటు పలువురు కేంద్ర మంత్రులు తాము నిర్వహించే విమోచన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించే



విమోచన వేడుకలకు హైదరాబాద్, తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా రావాలని కోరారు. అందుకోసమే విమోచన దినోత్సవం నిర్వహిస్తున్నాం. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది విలీనం, విద్రోహం అనేవాళ్లకు తాము తెలంగాణ స్వాతంత్ర్యం అంటామంటామని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం ప్రభుత్వాల విధి అని తెలిపారు. అందుకోసమే విమోచన దినోత్సవం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

### యూపీఐ లావాదేవీలపై

## బాదుడు

- రూ.2వేలు దాటితే ఎండీఆర్ ఛార్జీలు
- అమల్లోకి ఎప్పుడంటే?

**ఢిల్లీ:** యూపీఐ చెల్లింపుల్లో కీలక మార్పులకు రంగం సిద్ధమైంది. రూ.2 వేలకు మించిన కొన్ని యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్త విధానాన్ని ప్రకటించింది. ఇకపై వ్యక్తులు రూ. 2వేలకు మించి వ్యాపారులకు చేసే పేమెంట్స్?పై 0.4 శాతం ఛార్జీ వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ మార్పులు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలపై ఈ ఛార్జీ భారం పడదు. వారు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం గతంలో మాదిరిగానే ఉచితంగానే కొనసాగుతుంది. వ్యక్తుల మధ్య జరిగే నగదు లావాదేవీలు , రూ. 2000లోపు వ్యాపార చెల్లింపులు ఎండీఆర్ పరిధిలోకి రావని స్పష్టంచేసింది. రూ. 2 వేలకు మించిన యూపీఐ

### వెయ్యి రోజుల పాలనపై సమాధానం చెప్పలేక

## మాపై దాడులు చేస్తారా?




**ఢిల్లీ, సెప్టెంబర్ 15 :** వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించా రు. నిన్న మళ్లీ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లోపల తన పీఆర్వో, పీఏలపై 15 మందితో దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. పోలీస్ స్టేషన్ లో దాడికి ప్రయత్నించి ంది గుండాలా?, పోలీసులా?, మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు ఎవరో తేలాలి? అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తమ వారిపై జరిగిన దాడిపైన ఎఫ్ఐఆర్ నమోదు చేయమంటే కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కంటే ఎక్కువగా పని చేస్తోందని విమర్శించారు. గుండాల మాదిరిగా పోలీస్ స్టేషన్‌లో దాడులకు తెగబడిన వారికి.. మద్దతు ఇచ్చిన వారిపై ఎఫ్ఐఆర్లు ఎందుకు నమోదు చేయట్లేదని ప్రశ్నించారు.

# జిలకర విజయ పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన దావేర అనిల్ కుమార్..

**జనగామ జిల్లా:** దేవరుప్పుల మండలం,కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు జిలకర కిషన్ భార్య జిలకర విజయ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న మరణించిన విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు జిలకర విజయ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దావేర అనిల్ కుమార్ మాట్లాడుతూ విజయ మరణం కుటుంబ సభ్యులకు,బంధువులకు, సన్నిహితులకు మాత్రమే కాకుండా కాంగ్రెస్ కుటుంబానికి కూడా తీరనిలోటని,ఎంతో చిన్న వయసులోనే ఆమె మృతి చెందడం అత్యంత బాధాకరమని,ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు.జిలకర కిషన్ కి,వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్



పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ, విజయ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యుల కన్నీటిలో పాలుపంచుకుంటూ, వారి దుఃఖంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అండగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండు కృష్ణ,మండల ఎస్సీ,బీసీ,మైనారిటీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్,మహ్మద్ రసూల్,భూక్య సజ్జన్,కిసాన్ సెల్ అధ్యక్షుడు గోపు సుధాకర్ రెడ్డి,మండల నాయకులు బానోత్ రామచంద్రు,రెడ్డి రాజుల రమేష్,ఉప్పుల ఉప్పులయ్య,దౌపాటి నరసయ్య,గూగులోతు నరేందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య,గ్రామ ఉపసర్పంచ్ పులి పంపుల భాస్కర్,చీూఖ× మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గనుపాక ప్రదీప్,పులిగిల్ల అఖిల్, యువజన కాంగ్రెస్ నాయకులు,వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా ఆరోపణలు అబద్ధమైతే..!: మంత్రికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే సవాల్

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. మంత్రి సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించిన ఆయన, తాను చెబుతున్నది అబద్ధమని నిరూపిస్తే రాజకీ యాల నుంచే శాశ్వతంగా తప్పుకు ంటానని సంచలన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, హైదర్ నగర్‌లోని సర్వే నంబర్లు



145, 163 భూముల విషయంలో మంత్రి వాస్తవాలను మరుగుపరిచారని విమర్శించారు. మంత్రి పేర్కొన్నట్లుగా ఆ భూములపై ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్లు నిలిచిపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏడాది పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ యథాతథంగా కొనసాగిందని ఆయన స్పష్టం చేశారు.ఈ వ్యవహారంపై 22ఏ సెక్షన్ కింద సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం కల్పిస్తే, 22ఏకు సంబంధించిన పూర్తి ఆధారాలను సభ ముందు ఉంచి తన వాదనను నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, "నేను చెప్పేది అబద్ధమని తేలితే, రాజకీయ సన్యాసం తీసుకుంటాను" అని ఆయన పునరుద్ఘాటించారు

# శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసు.. సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్



**ఢిల్లీ, సెప్టెంబర్ 15 :** శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ ( వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో (మంగళవారం) విచారణ జరిగింది. ఈ కన్‌స్ట్రక్షన్‌కి వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.తగిన సమయంలో కౌంటర్ దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం డిస్మిస్ చేసింది. గతంలో ఇదే కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

# మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్

**హైదరాబాద్, సెప్టెంబర్15:** ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలం గాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు. మీ పోరాటానికి టీఆర్ ఎస్ అన్ని విధాల




అండగా ఉంటుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగం పల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సదస్సు లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని ఎద్దేవా చేశారు. తమ సమస్యలు తీర్చాలని అడిగితే ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరిస్తున్నరంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమం సమయంలో ఉపాధ్యాయులంతా కూడా ఉద్యోగం కన్నా ఉద్యమమే ముఖ్యమని పోరాటం చేశారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైన ప్రజలకు మెరుగైన పారదర్శకమైన పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రభుత్వ ఉద్యోగులను చిన్నచూపు చూస్తూ వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు కావటం లేదని తెలిపారు. ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుండటం కారణంగానే పరిపాలన సజావుగా సాగటం లేదని టీఆర్ఎస్ చీఫ్ వివరించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులను అభివృద్ధిలో డెవలపర్స్‌గా చూస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను సంతోష పెట్టేలా, వారిని గౌరవించేలా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ జాగృతి గత 20 ఏళ్లుగా ఏ కార్యక్రమం చేసిన సరే దాన్ని ముందుండి నడిపిందే ప్రభుత్వ ఉపాధ్యాయులేనని తాను గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. 2023 ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్ని చేస్తామని మాటిచ్చారని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు వారిని పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి సంతోషంగా లేరన్నారు. రాష్ట్రంలో 5 లక్షలకు పైగా మాత్రమే పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే.. మరో 5 లక్షల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వివరించారు. రిటైర్ అయిన ఉద్యోగులు 2 లక్షల వరకు ఉన్నారని గణాంకాలతో సహా కల్వకుంట్ల కవిత తెలిపారు. వారందరికీ భరోసా ఇచ్చేందుకే ఈ మీటింగ్ పెట్టుకున్నామని ఆమె చెప్పారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందాలనే ఉన్నత లక్ష్యాన్ని టీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని కవిత స్పష్టం చేశారు. కానీ ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే సూపర్ హిట్- 'పర్మినెంట్' సొల్యూషన్‌గా చూస్తున్న జీహెచ్ఎంసీ!

**హైదరాబాద్ :** సాగు, తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేఆర్ఎంబీ ఆదేశం ఎల్ నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వాడాలని తెలుగు రాష్ట్రాలకు సూచన నీటి పంపకాలపై ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి భగ్గుమన్న విభేదాలు 66:34 నిష్పత్తిలో నీరు కేటాయించాలని కోరుతున్న ఆంధ్రప్రదేశ్ 50:50 వాటా కావాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని ఉభయ తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సూచించింది. ఉమ్మడి జలాశయాల నుంచి కేవలం విద్యుదుత్పత్తి కోసం నీటిని విడుదల చేయడం సాధ్యపడదని స్పష్టం చేసింది. తాగునీటికి ప్రథమ, సాగునీటికి ద్వితీయ ప్రాధాన్యం ఇచ్చిన తర్వాతే మిగిలిన అవసరాలను పరిగణనలోకి




తీసుకోవాలని బోర్డు తేల్చి చెప్పింది.ఈ మేరకు సెప్టెంబరు 4న కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కంబోజ్ నేతృత్వంలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశ మినిట్స్‌ను బోర్డు ఇరు రాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి 2027 ఆగస్టు వరకు సాగునీటి కేటాయింపులపై ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరరాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి లేదు. ఈ అంశాన్ని త్వరలో జరగనున్న 21వ కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో చర్చించను న్నాం ^. అయితే, ఈ సమావేశ మినిట్స్‌లో వాస్తవాలను పొందుపరచలేదని, వాటిని తాము అంగీకరిం చడం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ రమేశ్ బాబు కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. మరో వైపు, తమ రాష్ట్రంలో తాగునీటి సరఫరా, చెరువుల నింపడం కోసం వచ్చే ఏడాది ఆగస్టు వరకు 104 టీఎంసీల నీరు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఈఎన్‌సీ బోర్డుకు విన్నవించారు. సెప్టెంబరు 3 నాటి నీటి నిల్వల ప్రకారం 66:34 నిష్ప త్తిలో తమ వాటాకు రావాల్సిన 97.41 టీఎంసీలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.దీనికి భిన్నంగా, నీటి పంపిణీ 50:50 ప్రాతిపదికన జరగాలని తెలంగాణ ఈఎన్‌సీ డిమాండ్ చేస్తున్నా రు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014లోని షెడ్యూల్ 12 ప్రకారమే నీటి వినియోగ ప్రాధాన్యతలను నిర్దేశించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ.. 20 మందికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్ :** ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను లారీ ఢీకొట్టిన ఘటన హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్ ఏరియాలో జరిగింది. హయత్‌నగర్ ఏరియాలోని కుంట్లూరు సమీపంలో ఈ ప్రమదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకునే లోపే స్థానికులు.. తీవ్రంగా గాయపడిన 20 మంది ప్రయాణికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద శుద్ధి ఘటన - ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు




**సిద్దిపేట జిల్లా :** ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీటితో శుద్ధి చేసిన అంశంపై పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. అందులో వరదరాజపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రవీణ్ సైతం ఉన్నారు. పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం పట్ల దళిత సంఘాల నేతలు, కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ ఏసీపీతో పాటు మర్కూక్ పోలీస్ స్టేషన్‌లోనూ 5 ఫిర్యాదులు చేశారు. దీనిపై ముమ్మర విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో సవాలుగా తీసుకున్న పోలీసులు, సోమవారం ఏడుగురిని అరెస్టు చేశారు.సెల్ ఫోన్ సిగ్నల్స్? ట్రాకింగ్ ద్వారావీరంతా ఆంధ్రప్రదేశ్? రాష్ట్రం విజయవాడలోని ఓ లాడ్జిలో ఉండగా పట్టుకున్నట్లుగా తెలుస్తోంది. వీరి ఆచూకీని సెల్ ఫోన్ సిగ్నల్స్? ట్రాకింగ్ ద్వారా కనిపెట్టినట్లు సమాచారం. లాడ్జిలో ఏడుగురు వ్యక్తులు ఉండగా, వారిలో ఒకరు తన మొబైల్ ఫోన్ ఆన్ చేయడంతోనే పోలీసులు వీరు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. అక్కడ వీరిని అదుపులోకి తీసుకొని గజ్వేల్?కు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. అనంతరం పోలీసులు నిందితులను అక్కడి నుంచి సిద్దిపేట జైలుకు తరలించారు.బెయిల్? ఇప్పించే ప్రయత్నాల్లో బీఆర్?ఎస్? లీగల్ సెల్ఈ ఘటనలో మొత్తం 9 మందికి పైగా కేసు నమోదు కాగా, వరదరాజ్‌పూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్, భాను, మల్లేశం, ఐలయ్య, ఆర్కల రాజు, అమరేందర్, కొడారి రాజులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు బాలముని, కనకయ్యలు దొరకాల్సి ఉంది. బీఆర్?ఎస్ లీగల్ సెల్ వీరందరికీ బెయిల్ కోసం యత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి:

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కంటే ఎక్కువ తిట్లు తిట్టగలం.. కానీ తల్లిదండ్రులు మాకు విజ్ఞత నేర్పించారు. కేటీఆర్ ప్రవర్తనను చూసి సిగ్గనిపిస్తోంది. ఒక కులానికి మచ్చ తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన చేసిన తప్పుకు కులం అంతా తల దించుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీగా తయారైందని విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ పీఏ, పీఆర్వో ప్రవర్తన అత్యంత దారుణంగా ఉందన్నారు.స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఎలాంటి భాష ఉపయోగించారో.. కేటీఆర్ పీఏ, పీఆర్వో కూడా అలాగే



మాట్లాడారని వెంకట్ మండిపడ్డారు. ఇంకా తామే అధికారంలో ఉన్నామని.. కేటీఆర్ రాష్ట్రానికి యువరాజు అన్నట్లుగా వీళ్ల తీరు ఉందంటూ ఫైర్ అయ్యారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో దాడి జరిగిందని కేటీఆర్, హరీశ్ రావు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోపై ఎలాంటి దాడి జరగలేదని పోలీసు ఉన్నతాధికారులు తేల్చి చెప్పారని తెలిపారు. గణేశ్ మండపం డీజే అనుమతి కోసమే కొందరు యువకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారని చెప్పారు. కేటీఆర్ పీఏ, పీఆర్వోల గురించి ఎవరికీ తెలియదన్నారు.తాతా మధుతో పాటు చివరకు కేటీఆర్ పీఏ, పీఆర్వోలు కూడా పోలీసులను దూషిస్తున్నారంటే వాళ్ల ప్రవర్తనను అర్థం చేసుకోవచ్చని వెంకట్ అన్నారు. పదేళ్లు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఏనాడూ తాము ఇలాంటి భాష, ఇలాంటి ప్రవర్తన చేయలేదని చెప్పుకొచ్చారు. పోలీసులు తమ డ్యూటీ చేస్తున్నారన్నారు. మీడియాలో కనిపించాలన్న ఆరాటంతోనే బీఆర్ఎస్ నాయకులు హడావుడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందుకోసం ఏ అఘాయిత్యమైనా చేస్తామన్నట్లుగా వారి తీరు ఉందంటూ మండిపడ్డారు. కేటీఆర్ పీఆర్వో పోలీసులపై చెప్పరాని భాషలో దూషణలు చేశారన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకోవాలని హితవుపలికారు. తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'నీ పీఏ, పీఆర్వోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. లేకుంటే పోలీసులు తమ పని తాము చేసుకుంటూ పోతారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నా పక్కటెముకలు విరిగిపోయాయి. అయినా ఏనాడూ పోలీసులపై నేను దూషణలు చేయలేదు' అని బల్మూరి వెంకట్ పేర్కొన్నారు.

# రాజమహేంద్రవరానికి త్వరలో మరో బైపాస్ - నగరంలో తగ్గనున్న ట్రాఫిక్ రద్దీ

**రాజమహేంద్రవరం:** నగరానికి త్వరలో మరో బైపాస్ రోడ్డు రానుంది. సిటీలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు బైపాస్ నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టింది. గోదావరి పుష్కరాల దృష్ట్యా రద్దీని తగ్గించేందుకు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ మార్గం అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం తగ్గించడం సహా భారీ వాహనాలు సిటీలోకి రాకుండా నివారించవచ్చు. రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం మరో ప్రణాళిక సిద్ధం చేసింది. వచ్చే ఏడాది జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని మరో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. బైపాస్ నిర్మాణానికి ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి ఎప్పటి నుంచో వినతులు వస్తున్న నేపథ్యంలో పుష్కరాల దృష్ట్యా విస్తృతంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు దీనిపై కసరత్తు చేసి రాజమహేంద్రవరానికి బైపాస్ నిర్మాణం కోసం డీపీఆర్ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. 32 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు: జాతీయ రహదారి రాజమహేంద్రవరం నగరం



మీదుగా వెళ్తుండటంతో సిటీలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని అధికారులు కేంద్రానికి పంపిన నివేదికలో తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలోని తొర్రేడు నుంచి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని పొట్టిలంక వరకు దాదాపు 32 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. తొర్రేడు, బొబ్బిల్లంక, మధురపూడి, గాడాల, పాలచర్ల, దివాన్ చెరువు, పుణ్యక్షేత్రం, సంపత్ నగర్, కొండ గుంటూరు, చైతన్య నగర్, పొట్టిలంక మీదుగా బైపాస్ నిర్మించి, హైవేతో అనుసంధానం చేస్తారు. ఈ మేరకు ప్రణాళిక రూపొందించి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపారు. నేషనల్ హైవే అథారిటీ ద్వారా ఈ బైపాస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్రంతో చర్చించి త్వరలో బైపాస్ నిర్మాణానికి చర్యలు చేపడతామని ప్రజాప్రతినిధులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. "రాజమహేంద్రవరం బైపాస్ నిర్మాణానికి దాదాపుగా 300 కోట్లు అవుతుంది. గోదావరి పుష్కరాల దృష్ట్యా బైపాస్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొర్రేడు నుంచి పొట్టిలంక వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. ఇందుకుగానూ డీపీఆర్ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. బైపాస్ రోడ్డు అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గతుంది" - గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యేభారీ వాహనాలు సిటీలోకి రాకుండా కట్టడి: బైపాస్ వస్తే నగరంలో ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుంది. కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి చీఎ-16పై వెళ్లే భారీ వాహనాలను సిటీ బయట నుంచే మళ్లించవచ్చు. లారీలు, కంటైనర్లు, అంతర్రాష్ట్ర సరకు రవాణా వాహనాలు నగరంలోకి రాకుండా చేయవచ్చు. ఈ బైపాస్ ద్వారా నగర శివారులో వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుంది.

# చిన్న శ్రీను రాకతో టీడీపీకి మరింత బలం చేకూరింది

**విజయనగరం, సెప్టెంబర్ 15 :** మజ్జి శ్రీనివాసరావు రాకతో టీడీపీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ . మంత్రిని ఈరోజు (మంగళవారం) మర్యాద పూర్వకంగా మజ్జి శ్రీనివాసరావు కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించారు. చిన్న శ్రీనుకు మంత్రి కొండపల్లి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడారు. ఆయా నియోజకవర్గాల వారీగా, ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కోసం కేడర్ అంతా కలిసి పనిచేస్తా మని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం: చిన్న శ్రీనుకూటమి నాయకత్వ కార్యాచరణతో స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. నూటికి నూరుశాతం కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షులను కలిసి, వారి సూచనలను తీసుకున్నామని వెల్లడించారు. తనతో పాటు నడిచే వచ్చే వారితో కలిసి కూటమి పార్టీల నాయకత్వాన్ని బలపరుస్తామని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు.



# దక్షిణాఫ్రికా పర్యటన.. మహాత్మాగాంధీ మునిమనవడితో అయ్యన్నపాత్రుడు భేటీ



**అమరావతి, సెప్టెంబర్ 15:** దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దర్బన్ సమీపంలోని చారిత్రాత్మక 'ఫీనిక్స్ సెటిల్‌మెంట్'ను సందర్శించారు. మహాత్మాగాంధీ సత్యాగ్రహ పోరాటానికి పునాది వేసిన ఈ పవిత్ర భూమిని సందర్శించడం తనకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని, పవిత్ర యాత్ర లాంటి అనుభవాన్ని ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అక్కడి 'సర్వోదయ హౌస్'లో జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ పర్యటనలో గాంధీజీ మునిమనవడు కిదార్ రామ్ గోబిన్‌తో స్పీకర్ ప్రత్యేకంగా సమావేశమై భారత్, దక్షిణాఫ్రికాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రామ్ గోబిన్‌ను ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ కళలకు ప్రతిరూపమైన కలంకారీ శాలువాతో సత్కరించి, అనకాపల్లి జిల్లా ప్రత్యేకత అయిన ఏటిక ొప్పాక హస్తకళాకృతిని జ్ఞాపికగా బహూకరించారు. ఆ ప్రాంతంలో విలువల ఆధారిత విద్యను అందిస్తున్న కస్తూర్బా పాఠశాల యాజమాన్యాన్ని, తరతరాలుగా గాంధేయ వాదాన్ని కృషిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా కొనియాడారు.

# హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద.. ఇదే ఆ ఛానల్ పరిస్థితి: మంత్రి అచ్చెన్న

**అమరావతి, సెప్టెంబర్ 15:** నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఐదేళ్లపాటు ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా వైసీపీ భర్తీ చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 160 వెటర్నరీ డాక్టర్ పోస్టుల భర్తీకి అనుమతిచ్చిందని వెల్లడించారు. ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక.. తప్పుడు కథనాలతో అడ్డుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అభ్యర్థులు కోరిన విధానాన్నే అమలు చేస్తే అక్రమమా? అని ప్రశ్నించారు. ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని నిరుద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఆధారంగా నియామక విధానం

ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. వెయిటేజీ ఆధారంగా నియామక విధానం ఉందన్నారు. దీఎూఎ మార్కులకు 60, వీఎూఎకు 10, కాంట్రాక్ట్ సేవలకు 10 మార్కుల వెయిటేజీ కేటాయించినట్లు తెలిపారు. అలాగే సీనియారిటీకి ప్రతి ఏడాదికి 4 మార్కుల చొప్పున వెయిటేజీ ఇవ్వనున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా 20 మార్కుల వెయిటేజీ పొందే అవకాశం ఉంటుందన్నారు. తొలుత ఏపీపీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. ాూాూజకి ప్రస్తుత పని ఒత్తిడి కారణంగా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టడం సాధ్యం కాదన్నారు. 22 ద్వారా ఈ ఒక్కసారికి పశుసంవర్ధక శాఖ ద్వారా నియామ ంకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్ నియామకాలు ాూాూజ పరీక్షా విధానంలోనే ఉంటాయని స్పష్టం చేశారు. సాక్షిలో చెప్పినట్టు ప్రస్తుతం డైరెక్టర్‌గా దామోదర్ నాయుడు లేరని అచ్చెన్నాయుడు చెప్పారు. ఒక మహిళా అధికారి ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. కనీసం డైరెక్టర్ ఎవరో తెలుసుకోకుండా కథనం రాస్తారా? అంటూ మండిపడ్డారు. 'హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద.. ఇదే సాక్షి పరిస్థితి' అని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వడం తమ విధానమని.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానమని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దని వైసీపీకి హితవు పలికారు. యువతకు న్యాయం చేసే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.




# మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత - పలువురు సంతాపం

**అమరావతి, సెప్టెంబర్ 15:** మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (57) కన్నుమూశారు. విశాఖలో మంగళవారం గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఏలూరు నుంచి మూడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. 2004, 2009లో కాంగ్రెస్ తరఫున విజయం సాధించారు. 2017లో ఎమ్మెల్సీగా పని చేశారు. ఆ తర్వాత వైఎస్సార్సీపీలో చేరి 2019లో ఆ పార్టీ తరఫున గెలిచారు. జగన్ హయాంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2025లో ఆళ్ల నాని టీడీపీలో చేరారు. సంతాపం: మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్?, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 56 సంవత్సరాల వయసులోనే అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతిని చేకూర్చాలని చంద్రబాబు ఆకాంక్షించారు. వివాదాలకు దూరంగా, అందరితోనూ స్నేహపూర్వకంగా మెలిగే నాని స్మృతిలో లోకేశ్? నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ పల్లా శ్రీనివాసరావు నివాళులర్పించారు. నాని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఆళ్ల నాని మృతి పట్ల కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.



గుండెపోటుతో ఆయన దూరమవ్వడం బాధాకరమని చంద్రబాబు

# నిత్యావసర వస్తువులు, ఇంధన ధరల పెరుగుదలపై పాల్ ఆవేదన

ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న యుద్ధాల కారణంగా నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు నియంత్రణ లేకుండా పెరిగిపోతు ఒడటంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ం ప్రపంచంలో జరిగిన వివిధ 58 యుద్ధాల ప్రభావం దాదాపు 200 దేశాలలోని 850 కోట్ల మంది ప్రజలపై తీవ్రంగా పడిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నుంచి ప్రారంభమై ఆరు నెలలుగా కొనసాగుతున్న అమెరికా - ఇరాన్ సైనిక ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ దెబ్బతిని, సామాన్యుడికి నిత్యావసరాలు అందని ద్రాక్షగా మారాయని అన్నారు. మార్కెట్లో రూ. 100 ఉండే వస్తువుల ధరలు రూ. 200 నుండి రూ. 300 వరకు పెరిగాయని, లీటర్ పెట్రోల్, గ్యాస్ ధరలు 2 డాలర్ల నుండి ఏకంగా 4 నుండి 5 డాలర్లకు పైగా భారమయ్యాయని లెక్కలతో వివరించారు. ధనిక వర్గాలకు దీనివల్ల పెద్దగా ఇబ్బంది లేకపోయినప్పటికీ, సమాజంలో ఉన్న 90 శాతం పేద, మధ్యతరగతి ప్రజలు ఈ ద్రవ్యోల్బణంతో అల్లాడిపోతున్నారని చెప్పారు.



# విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం

**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.




# చరిత్ర సృష్టించిన ఆంధ్రప్రదేశ్ యువ ఆర్చర్ - ప్రపంచకప్ ఫైనల్లో స్వర్ణం, సీఎం అభినందనలు

**అమరావతి, సెప్టెంబర్ 15:** : ఆంధ్రప్రదేశ్ యువ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవర చరిత్ర సృష్టించాడు. ప్రతిష్ఠాత్మక ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్లో పురుషుల రికర్వ్ స్వర్ణం సాధించిన తొలి భారతీయుడిగా అతడు ఘనత సాధించాడు. ఆదివారం అర్ధరాత్రి ముగిసిన ఫైనల్లో అతను షూటాఫ్‌లో నకానిషి (జపాన్)పై విజయం సాధించాడు. నిర్ణీత వ్యవధిలో స్కోరు 5-5తో సమం కావడంతో షూటాఫ్ అనివార్య మైంది. అందులో ధీరజ్ 10 పాయింట్లు సాధి, ంచగా నకానిషి 9 పాయింట్లే రాబట్టాడు. మరో వైపు ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్లో భారత్ నుంచి మహిళల విభాగంలో డోలా బెనర్జీ (2007) మాత్రమే రికర్వ్ పసిడి నెగ్గింది. ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌లో వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత పురుష ఆర్చర్‌గా ధీరజ్ బొమ్మదేవర చరిత్ర సృష్టించారని సీఎం చంద్రబాబు కొనియాడారు. విజయవాడ ఆర్చరీ గ్రౌండ్స్ నుంచి మెక్సికోలోని ప్రపంచ వేదిక వరకు ధీరజ్ అద్భుత ప్రస్థానం సాగిందని అభినందించారు. పట్టుదల, ఏకాగ్రత, కఠోర సాధనతో ప్రపంచస్థాయి విజయాన్ని అందుకున్న ధీరజ్ రాష్ట్రంలోని యువ ప్రతిభకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. ధీరజ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని 'ఎక్స్' వేదికగా చంద్రబాబు ఆకాంక్షించారు. భారత క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయం : ఆర్చరీ వరల్డ్ కప్ ఫైనల్ -2026లో స్వర్ణం సాధించిన ధీరజ్ బొమ్మదేవరను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. అత్యంత ఒత్తిడితో కూడిన షూట్-ఆఫ్?లో జపాన్ క్రీడాకారుడిపై ప్రదర్శించిన ధైర్యం, నిబద్ధత ప్రశంసనీయమని పవన్ అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించి భారతావని గర్వపడేలా చేశారని కొనియాడారు. ధీరజ్ విజయంతో ప్రపంచ స్థాయికి ఏపీ క్రీడాకీర్తి : ధీరజ్ బొమ్మదేవరకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయన విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా కీర్తిని ప్రపంచస్థాయికి చాటిందన్నారు. మరోవైపు మహిళల ఆసియా కప్ టీ20 విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు కూడా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో అద్భుతంగా రాణించి ఎనిమిదో సారి టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ చరణి నాలుగు వికెట్లు తీసి సత్తా చాటడం రాష్ట్రానికి గర్వకారణమని 'ఎక్స్' వేదికగా లోకేశ్ అభినందించారు. ప్రతిభావం తులకు మెరుగైన శిక్షణతో పాటు సౌకర్యాలు : ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌లో స్వర్ణ పతకం సాధించిన ధీరజ్ బొమ్మదేవరకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు.



# కేసు ఓడినవారికీ న్యాయం జరిగిందనే నమ్మకం ఉండాలి ప్రజా విశ్వాసమే న్యాయవ్యవస్థకు నిజమైన సంపద

**దిల్లీ :** ప్రజా విశ్వాసమే న్యాయవ్యవస్థకు ఉన్న ఏకైక నిజమైన సంపద అని భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ సూర్యకాంత్ అన్నారు. కోర్టులో కేసు ఓడిపోయిన వ్యక్తి కూడా, న్యాయ వ్యవస్థ తనతో న్యాయంగా వ్యవహరించిందనే నమ్మకంతో ఉండాలని చెప్పారు. తాను ఆశించిన తీర్పు రాలేదని భావించినంత మాత్రాన న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోకూడదన్నారు. అయితే, విచారణలో తమతో అన్యాయంగా వ్యవహరించారని ప్రజలు భావిస్తే మాత్రం న్యాయవ్యవస్థపై నమ్మకం దెబ్బతింటుందని పేర్కొన్నారు. దిల్లీలో సోమవారం జరిగిన రామ్ జెఠ్మలానీ స్మారక ఉపన్యాసాల కార్యక్రమంలో సీజేఐ సూర్యకాంత్ ఈ మేరకు ప్రసంగించారు."కోర్టు ఇచ్చిన తీర్పు వల్లే న్యాయవ్యవస్థకు చట్టబద్ధత రాదు. విచారణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరించడమే న్యాయవ్యవస్థకు విశ్వసనీయతను తీసుకొస్తుంది. కేసులో ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారు అనేది మాత్రమే ప్రజల విశ్వాసాన్ని నిర్ణయించదు. కేవలం కేసు




ఓడిపోయినంత మాత్రాన కోర్టు ప్రజల నమ్మకాన్ని కోల్పోదు. కానీ న్యాయస్థానం తమతో అన్యాయంగా వ్యవహరించిందని ప్రజలు భావిస్తే మాత్రం విశ్వాసం తప్పకుండా దెబ్బతింటుంది. కోర్టులు ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా లేదా ప్రజలు కోరుకున్న ఫలితాలను అందించడం ద్వారా విశ్వాసాన్ని సంపాదించుకోదు. ప్రజా విశ్వాసం వేరు, ప్రజామోదం వేరు. ఈ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసమే అత్యంత ముఖ్యమైనది."– సీజేఐ సూర్యకాంత్, భారత ప్రధాన న్యాయమూర్తి పత్యపుస్తకానికి సంబంధించిన సుమోటో విచారణను ఉదాహరణగా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ఒక సంస్థగా విమర్శలకు విముఖంగా ఉండదని, ఉండకూడదని ఆ సందర్భంగా స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థ పనితీరుపై నిష్పక్షపాతమైన, సమాచారంతో కూడిన, నిర్మాణాత్మక విమర్శలు చైతన్యవంతమైన రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన, అవసరమైన అంశాలని సీజేఐ అన్నారు. ఇలాంటి విమర్శలు సంస్థాగత జవాబుదారీతనాన్ని పెంచడంతో పాటు న్యాయవ్యవస్థలో స్వీయ దిద్దుబాటుకు కూడా దోహదపడతాయని చెప్పారు.సాధారణ ప్రజలకు న్యాయస్థానాలు తరచుగా దూరంగా ఉన్నట్లు అనిపిస్తాయని సీజేఐ అభిప్రాయపడ్డారు. కోర్టుల్లో అనుసరించే విచారణ విధానాలు కూడా చాలా సందర్భాల్లో సంక్లిష్టంగా ఉంటాయని చెప్పారు. న్యాయపరమైన అంశాలను అర్థం చేసుకున్న న్యాయవాదులను నియమించుకునే స్తోమత ఉన్నవారికి ఈ విధానాలు సూక్ష్మంగా అనుకూలంగా మారే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే కేవలం తుది తీర్పును మాత్రమే చూడకూడదని సీజేఐ అన్నారు. "ఆ తీర్పు ఎందుకు వచ్చింది? దాని వెనుక ఉన్న కారణాలేంటి?" అనే అంశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. తీర్పుతో ఏకీభవించని వ్యక్తులు సైతం నిర్ణయానికి దారితీసిన కారణాలను పరిశీలించే అవకాశం ఉండాలని చెప్పారు.'ఫిక్సర్ లాయర్ల'పై మహేష్ జెఠ్మలానీ ఆందోళన

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మహేష్ జెఠ్మలానీ కూడా ప్రసంగించారు. న్యాయవ్యవస్థ, ట్రిబ్యునళ్లలో అవినీతికి పాల్పడుతున్న 'ఫిక్సర్ లాయర్ల' పాత్రపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## డొనాల్డ్ ట్రంప్ మా గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్.




**బెంగళూరు:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు 'బ్లాక్‌బస్టర్' అయ్యాయని శివకుమార్ వ్యాఖ్యానించారు.బెంగళూరులో (మంగళవారం) డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. ఇదే సమయంలో అమెరికా రాజకీయాల్లో ట్రంప్ తాజాగా చేసిన ఓ హామీని ఆయన ప్రస్తావించారు. నవంబర్‌లో జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు ప్రతినిధుల సభ, సెనెట్‌పై ఆధిపత్యాన్ని కొనసాగిస్తే.. ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున 'డివిడెండ్' అందిస్తామని ట్రంప్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ హామీలను ఆయన కాపీ కొడుతున్నారని శివకుమార్ చెప్పుకొచ్చారు.కాగా, ఐర్లాండ్‌లో గత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రిపబ్లికన్లు గెలిస్తే ప్రతి వయోజనుడికి 5,000 డాలర్లు ఇవ్వడం సాధ్యమేనని చెప్పారు. అమెరికా ప్రభుత్వం భారీ మొత్తంలో ఆదాయం సమీకరిస్తోందని, అందువల్ల ఈ డబ్బు చెల్లింపు పెద్ద సమస్య కాదని అన్నారు. గతంలో డల్లాస్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ సమావేశంలో ట్రంప్ తొలిసారి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోకి భారీగా ఆదాయం వస్తోందని, దీంతో ప్రజలకు 5,000 డాలర్లు చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ డీకే శివకుమార్ పైవిధంగా స్పందించారు.

## అత్యాచార బాధితురాలిని గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయకూడదు: హైకోర్టు




**దిల్లీ :** అత్యాచార బాధితురాలు గర్భం దాల్చడంపై దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రేప్ కారణంగా గర్భం దాల్చిన బాధితురాలిని ఆ గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయడమనేది ఆమె గౌరవంగా జీవించే హక్కును తీవ్రంగా దెబ్బతీయడమే అవుతుందని అభిప్రాయపడింది. బాధితురాలి ఇష్టానికి వ్యతిరేకంగా మాతృత్వ బాధ్యతను ఆమెపై మోపడం సరికాదని పేర్కొంది. 30 వారాలు దాటిన తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ 15 ఏళ్ల అత్యాచార బాధితురాలి దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది."ఇదొక దురదృష్టకరమైన, బాధాకరమైన కేసు. బాధితురాలి గర్భం దాల్చిన కాలం చట్టపరమైన పరిమితిని దాటిందన్న వాస్తవాన్ని మాత్రమే విడిగా చూడలేం. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాధితురాలిని ఆ గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయడం, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా మాతృత్వ బాధ్యతను మోపడమనేది గౌరవంగా జీవించే ఆమె హక్కుకు తీవ్రమైన భంగం కలిగించడమే అవుతుంది. ఒక మహిళకు తన శరీరంపై ఉన్న హక్కుల్లో తాను తల్లి కావాలనుకుంటుందా? లేదా? అని నిర్ణయించుకునే హక్కు కూడా తప్పనిసరిగా ఉంటుంది. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాధితురాలిని ప్రసవించమని బలవంతం చేయడం ఆమెను మరింత దీర్ఘకాలిక శారీరక, మానసిక క్షోభకు గురిచేయవచ్చు" అని దిల్లీ హైకోర్టు పేర్కొంది.

# మోదీ మళ్లీ రాజీపడ్డారు- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు

**దిల్లీ :** దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగిస్తున్న యూపీఐ చెల్లింపులపై కేంద్రం తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు మార్గం సుగమం చేస్తోందంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. రూ.2 వేలకుపైబడిన వ్యాపారి యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అవకాశం కల్పించడం ద్వారా జీరో–చార్జీ విధానాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని అమెరికా చెల్లింపు సంస్థల ఒత్తిడితో ముడిపెట్టిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి అమెరికా ఒత్తిడికి లొంగిపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.'యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించేందుకు ప్రభుత్వం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేస్తోంది. రూ.2 వేలకుపైబడిన వ్యాపార సంబంధిత యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశం ఉంది. యూపీఐ లావాదేవీల పరిమాణంలో రూ.2వేలకు పైబడిన చెల్లింపులు కేవలం ఐదు మాత్రమే ఉన్నాయి. అయితే విలువ పరంగా చూస్తే ఇవే దాదాపు 65 శాతం వరకు ఉంటాయి. వినియోగదారుల నుండి ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రభుత్వం చెబుతోంది. కానీ కష్టమర్ల నుంచి నేరుగా ఎలాంటి యూపీఐ ఫీజు వసూలు



చేయబోమని ప్రభుత్వం చెబుతోంది. అయితే దుకాణదారులపై విధించే చార్జీలను ఎవరు భరిస్తారు? అవి వస్తువుల ధరల్లోకి చేరి చివరకు వినియోగదారుల జేబు నుంచే బయటకు వస్తాయి' అని రాహుల్ గాంధీ అన్నారు.అమెరికా కంపెనీల ఒత్తిడే కారణమాభారత్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న జీరో ఎండీఆర్? విధానంపై అమెరికాకు చెందిన చెల్లింపు సంస్థలు చాలాకాలంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపీఐ ద్వారా చెల్లింపులు జరిగినప్పుడు వ్యాపారుల నుంచి ఎండీఆర్ వసూలు చేయకపోవడం వల్ల చెల్లింపు సంస్థలకు ఆదాయ అవకాశాలు పరిమితమవుతున్నాయన్న వాదనలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తీసుకున్న చర్యలు, గతంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తు చేస్తున్నాయని రాహుల్ అన్నారు. అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ మరోసారి లొంగిపోయారని వ్యాఖ్యలు చేశారు.కేంద్రంపై ఖర్గే ఫైర్కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా మార్గం సుగమం చేస్తోందని ఆరోపించారు. రూ.2 వేల వరకు జరిగే యూపీఐ లావాదేవీలకు మాత్రమే చార్జీలు ఉండవని పరిమితి విధించడం ద్వారా భవిష్యత్తులో పెద్ద మొత్తాల డిజిటల్ చెల్లింపులపై ఫీజులు విధించే అవకాశం కల్పించారని విమర్శించారు. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణంతో సామాన్యులపై ఆర్థిక భారం పెరిగిందని, ఇప్పుడు డిజిటల్ చెల్లింపులపైనా అదనపు భారం మోపే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.పెద్ద నోట్ల రద్దును గుర్తు చేసిన ఖరేయూపీఐ చార్జీల అంశాన్ని పెద్ద నోట్ల రద్దుతో ముడిపెట్టి ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దశాబ్దం క్రితం నోట్ల రద్దు నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఎదురైన పరిణామాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు.. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడమే ఆ నిర్ణయం వెనుక ఉద్దేశమని ప్రభుత్వం వివరించిందని గుర్తుచేశారు. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అప్పట్లో కేంద్రం చెప్పిందని తెలిపారు. అదే సమయంలో ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి యూపీఐపై ఎలాంటి పన్ను లేదా చార్జీలు విధించబోమని చెప్పినట్లు ఖర్గే గుర్తుచేశారు. అయితే తాజాగా రూ.2 వేలకుపైబడిన లావాదేవీలకు సంబంధించి చార్జీల అంశం తెరపైకి రావడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బాలలపై లైంగిక వేధింపులపై మెటా కీలక నిర్ణయం- ఆ కేసుల వివరాలను అందించేందుకు అంగీకారం!

**దిల్లీ :** బాలలపై లైంగిక వేధింపుల కేసుల వివరాలను దర్యాప్తు సంస్థలకు అందించేందుకు టెక్ దిగ్గజం మెటా అంగీకరించిందని ప్రభుత్వ వర్గాలు మంగళవారం తెలిపాయి. దేశంలో పనిచేస్తున్న ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కైనా పిల్లల ఆన్‌లైన్ భద్రతను నిర్ధరించడం ఒక ప్రాథమిక బాధ్యతని పేర్కొన్నాయి. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశాయి. ఆన్‌లైన్‌లో పిల్లల భద్రతను నిర్ధరించడానికి చురుకైన చర్యలు తీసుకోని ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించాయి."దేశంలో పనిచేస్తున్న ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయినా పిల్లల ఆన్‌లైన్ భద్రతను నిర్ధరించడం ఒక ప్రాథమిక బాధ్యతగా ఉండాల్సిందే. అందులో ఎటువంటి రాజీ లేదు. బాలలపై లైంగిక వేధింపుల కేసులను దర్యాప్తు సంస్థలకు నివేదించడానికి మెటా అంగీకరించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను పిల్లలకు సురక్షితంగా మార్చే దిశగా ఇదొక మొదటి అడుగు. ఇంకా చిన్నారుల భద్రత కోసం చాలా చేయాల్సి ఉంది. సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్‌లలో హానికరమైన కంటెంట్‌ను ముందుగానే గుర్తించి, తొలగించేందుకు ప్రభుత్వం ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతో కూడా సంప్రదింపులు జరుపుతోంది. అన్ని




ప్లాట్‌ఫామ్‌లు హానికర కంటెంట్‌ను చురుకుగా గుర్తించి, తొలగించేలా చూసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్‌లో పిల్లల భద్రతను నిర్ధరించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటాం." అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.మెటా స్పందన ఇదే!మరోవైపు, తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో చిన్నారుల భద్రత గురించి మెటా ప్రతినిధి ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్‌లో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని వివరించారు. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కఠినం శిక్షించేందుకు భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇకపై పిల్లల భద్రతకు సంబంధించిన విషయాలను 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' (×4జ) నిర్వహించే సైబర్ క్రైమ్ పోర్టల్‌కు మెటా నేరుగా నివేదిస్తుందని స్పష్టం చేశారు.మెటాకు చీజూజ= నోటీసులుఇటీవలే మెటా ఇండియాకు నేషనల్ కమిషన్ ఫర్‌రణ ఇవ్వాలని అప్పట్లో మెటాను కమిషన్ ఆదేశించింది. అయితే దీనిపై వారం రోజుల తర్వాత మెటా తన స్పందనను తెలియజేసింది. అయినప్పటికీ మెటా ఇచ్చిన సమాధానంపై మరింత సెప్టెంబర్ 9న మెటా ఇండియా ప్రతినిధులు నేషనల్ కమిషన్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీఎ=జ) నోటీసులు ఇలకు సంబంధించిన కంటెంట్‌ని వ్యాప్తి చేయడంపై మండిపడింది. మెటా సహా దేశంలోని 8 రాష్ట్రాల పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ)లకు నోటీసులు జారీ చేసింది. ఈ కంటెంట్‌లో పోక్సో ఉల్లంఘనల కిందకు వచ్చే అంశాలు కూడా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. అటువంటి ప్రకటనలను గుర్తించి, తొలగించడానికి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కోరింది.

## మహిళా బైకర్ సియా హిట్ అండ్ రన్ కేసు.. నిందితుడిపై హత్యాయత్నం సెక్షన్ జోడించిన పోలీసులు



**గురుగ్రామ్:** మహిళా బైకర్ సియాను కారుతో ఢీకొట్టి పరారైన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గురుగ్రామ్ పోలీసులు ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం.. పోలీసుల తీరుపై బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు ప్రశ్నలు లేవనెత్తడంతో అదనపు సెక్షన్ జోడించారు. దీనిపై సీనియర్ పోలీసు అధికారి సందీప్ మాలిక్ స్పందిస్తూ.. బైకర్ సియాను కల్యాణ్ ఉద్దేశపూర్వకంగానే కారుతో ఢీకొట్టినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ మేరకు హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చినట్లు వెల్లడించారు.కాగా, సియా, ఆమె స్నేహితులు స్పోర్ట్స్ బైక్‌లపై గురుగ్రామ్‌లోని గోల్ఫ్ కోర్స్ రోడ్డుపై వెళ్తున్నారు. సియాను కల్యాణ్ అనే వ్యక్తి కారుతో వెంబడించాడు. ఆమెను బైక్ ఆపాలని అతను డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఆమె మాత్రం తనను ఎందుకు ఫాలో అవుతున్నావని, కారును తనకు దూరంగా పోనివ్వాలని కోరినట్లు సమాచారం. అయితే, కొంత దూరం వెళ్లిన తర్వాత వెనుక నుంచి వేగంగా వచ్చిన కల్యాణ్ కారు.. సియా బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె ద్విచక్రవాహనంతో సహా రోడ్డుపై పడిపోయింది. బైక్ కొంత దూరం మేర నిప్పులు చిమ్ముకుంటూ ఈడ్చుకెళ్లింది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.

## ఏఐ భయాందోళనలన్నీ అబద్ధం: డోనాల్డ్ ట్రంప్



**న్యూయార్క్:** కృత్రిమ మేధపై ఇటీవల భయాందోళనలు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ఏఐతో మానవాళి అంతం అవుతుందని కొందరు నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఏఐ భద్రత గురించి వస్తున్న భయాలు అన్నీ అబద్ధం అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని వస్తున్న అభిప్రాయాలను ఆయన విమర్శించారు. ఏఐ పరిశ్రమలో జరుగుతున్న టెక్నాలజీ పరీక్షలను చెక్ చేసేందుకు థార్డ్ పార్టీ అవసరమని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు జాక్ క్లార్క్ వ్యాఖ్యలు చేయడంతో ట్రంప్ కూడా ఆ అంశంపై స్పందించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలకు చెందిన పలువురు నిపుణులు కూడా కొన్ని రోజులగా ఏఐపై భయాందోళనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ అనుమానాల వల్ల ఏఐ కంపెనీల షేర్లు పడిపోయాయి. సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ స్పందిస్తూ.. ఏఐపై గ్లోబల్ వార్మింగ్ స్కామ్ ఉత్తదే అని, ర్యాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లు ఆ వదంతలు వ్యాపింప చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ నకిలీ వార్తల తాను విప్పుతున్నట్లు చెప్పారు. ఇది రష్యా నకిలీ బెదిరింపులు అని కూడా ఆయన అన్నారు.

# దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి: జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్

**దిల్లీ :** దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్ యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య



అతిథిగా పాల్గొని ప్రసంగించారు."యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిసుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com